కన్య రాశి వారు ఈ ఏడాది ఆస్తులు పెంపొందించుకుంటారు. ఉద్యోగంలో భాగంగా విదేశీ యానం చేస్తారు. వాహనాలు, స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. వృత్తి, వ్యాపారాల్లో అభివృద్ధి కనిపిస్తుంది. విదేశీ గమనం, ఉన్నత విద్యాభ్యాస ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. అయితే జనవరి- మే మాసాల మధ్య ఉద్యోగ, వ్యాపారాల్లో చిక్కులు ఎదురవుతాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహ రించాలి. ఆర్థిక విషయాల్లో తొందరపాటు తగదు. విద్యార్థులు పట్టుదలతో కృషి చేస్తేనే సత్ఫలితాలు సాధించగలరు.

12-1 స్థానాల్లో గురు సంచారం ఫలితంగా ఆర్థిక విషయాల్లో అనవసర ఖర్చులు అధికం. ఆదాయం పెరిగినా డబ్బు మాత్రం చేతిలో నిలవదు. ఇల్లు, ఉద్యోగంలో మార్పులు, చేర్పులకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థికవిషయాల్లో నిదానంగా కానీ పనులు జరగవు. ఆరోగ యం పట్ల శ్రద్ధ చూపాలి.

గురువు వక్రించిన జనవరి 9 నుంచి మే 9 వరకు పొరుగు రాష్ట్రలు, విదేశీ గమనానికి, విదేశాలలో చదువులకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తుల మూలంగా ఆదాయం లభిస్తుంది. మీ లక్ష్యసాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పుణ్యకార్యాలు, తీర్థయాత్రలకు ఖర్చు చేస్తారు. గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. విశ్వాసంతో అనుకున్న పనులు నిరాటంకంగా పూర్తిచేయగలుగుతారు. నూతన పథకాలకు కార్యరూపం ఇవ్వగలుగుతారు. సంతతి విషయంలో శుభపరిణామాలు సంభవం.

ఈ ఏడాది శని 3 వ స్థానంలో సంచారం చేస్తాడు. ఫలితంగా సోదరీసోదరులు, సన్నిహితుల బాధ్యతలు మోయాల్సి రావచ్చు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది. కుటుంబపరమైన గొడవలు తలెత్తుతాయి. చదువుల పట్ల శ్రద్ధ లోపిస్తుంది. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఉద్యోగంలో మార్పులు అసౌ కర్యం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త వహించాలి. ఇల్లు మరమ్మత్తు పనులకు ఖర్చులు అధికం. ఆస్తి వ్యవహారాలు ఒక కొలిక్కివస్తాయి. శని వక్రగమనంలో వుండే మార్చి- ఆగస్టు మాసాల మధ్య పట్టుదలతో కృషి చేసి చదువుల్లో రాణిస్తారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి అనుకూల సమాచారం అందుకుంటారు. కుటుంబం, ఆస్తులు, ఆరోగ్య విషయాల్లో కొంత మెరుగైన వాతావరణం కనిపిస్తుంది.

12-6 స్థానాల్లో రాహు కేతువుల సంచారం వల్ల చేపట్టిన ప్రతి పనిలోనూ ఆటంకాలు ఎదురవుతాయి. పట్టుదలతో కృషి చేస్తే సత్ఫలితాలు సాధిస్తారు. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవ హరించాలి. కొత్త వ్యాపారాలు ప్రారంభించేందుకు తగిన సమ యం కాదు. మనశ్శాంతి లోపిస్తుంది. విలాసాలకు ఖర్చుచేస్తారు. ఉదరసంబంధమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆరాధన శుభప్రదం. థులకు చదు వుల్లో ఆటంకాలు ఎదురవుతాయి.

ఆర్థిక విషయాల్లో నష్టం సంభవం. అనుకోకుండా దూరప్రాంతాలకు బదిలీ అవుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పై అధికారుల నుంచి ఒత్తిడి ఎదుర్కొంటారు. ఉన్నత విద్య, విదేశీ యానాలకు ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త. పెట్టుబడుల్లో తొందర తగదు. ఆర్థిక పరిస్థితి నెమ్మదిగా పుంజుకుంటుంది.

దుర్గాదేవి ఆరాధనతో శుభఫలితాలు సాధిస్తారు.